ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
మంగళవారం | 17 | జూన్ | 2025 | పేజీలు: 6



# మంత్రిని కలిసిన నేతకానీ సేవా సంగం నాయకులు

4

రైతు నేస్తం, రైతు భరోసా కార్యక్రమాలకు

# లాంఛనంగా ప్రారంభోత్సవం



- తొమ్మిది రోజుల్లో రైతుల ఖా తాల్లో రైతు భరోసా జమ
- ప్రభుత్వం రైతు సంక్షేమానికి , అభివృద్ధికి కట్టుబడి ఉంది
- సన్న వడ్లకు 500 బొనస్ ఇవ్వడం జరిగింది
- 1031 రైతువేదికలకు
- వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం
- రైతులకు వ్యవసాయం లాభ సాటిగా ఉండాలి
- సాంకేతిక నైపుణ్యం, సోలార్‌పై
- రైతులకు అవగాహన కల్పిం చాలి
- రాష్ట్రం లో రైతులు 6 లక్షల 40 వేల మంది
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

6

రైతుల ఖాతాలలో 9 రోజులలో

# రూ.9 వేల కోట్ల జమ

- రైతు నేస్తం ద్వారా రైతులు నేరుగా శాస్త్రవేత్తలతో మాట్లాడే సదుపాయం
- రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి





కొమరం భీం జిల్లా ప్రతినిధి జూన్ 16 ప్రజా జ్యోతి ప్రభుత్వం ప్రారంభించిన రైతు భరోసా పథకంలో భాగంగా 9 రోజులలో 9 వేలకోట్ల రూపాయలు అర్హత గల రైతుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని రైతు నేస్తం పథకంలో రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు నేరుగా శాస్త్రవేత్తలతో మాట్లాడే సదుపాయం కల్పించడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు సోమవారం హైదరాబాద్ లోని రాజేంద్రనగర్ లో గల ప్రొ. జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర రాష్ట్ర మంత్రులు పార్లమెంట్ సభ్యులు శాసనమండలి శాసనసభ్యులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉన్నతాధికారులతో కలిసి వర్చువల్

..మిగతా 6లో

వ్యాపార విస్తరణ ప్రాజెక్టుల్లో

# మరింత వేగం పెరగాలి

- సోలార్, పవన, జియో థర్మల్ విద్యుత్తు, బొగ్గు నుంచి కెమికల్స్ పై ప్రత్యేక సమీక్ష
- పనులు మందకొడిగా సాగితే ఉపేక్షించేది లేదు
- అన్ని విభాగాల అధిపతులకు సీఎండీ ఎన్.బలరామ్ హెచ్చరిక
- 28 రకాల విస్తరణ ప్రతిపాదనలపై సుదీర్ఘంగా సమీక్షించిన చైర్మన్




2



ప్రజావాణి సమస్యలు

# సత్వర పరిష్కారం

- ప్రజావాణి లో 104 దరఖాస్తు లు
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

6



## సంత్ కబీర్ దాస్ అవార్డు గ్రహీతకు ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో సన్మానం

**వాంకిడి, జూన్ 16( ప్రజా జ్యోతి)** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని సంత్ కబీర్ దాస్ జాతీయ పురస్కారం అందుకున్న సందర్భంగా మహెూర్కర్ అశోక్ గారికి వాంకిడి (యం అర్ పి యస్, )మాదిగ దండోరా, మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ తరపున సోమవారం ఘనంగా సన్మానం చేయడం జరిగింది, ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దళిత సమాజంలో ఒక మారుమూల ప్రాంతాల్లో నుండి జాతీయ స్థాయిలో పురస్కారం అందుకోవడం ఆనందం ఉందని నాయకులు కోనియాడారు. సామాజిక సేవా కార్యక్రమంలో మహెూర్కర్ అశోక్ గారు ఎల్లప్పుడూ ముందు ఉంటారు. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆశయ సాధన కోసం ఎల్లప్పుడూ పరితపిస్తారని కోనియాడారు. మనం దళిత నాయకుడు అశోక్ పేరు ఉంది. ఇలాంటి అనేక పురస్కారాలు సాధించాలి అని మాట్లాడినారు. ఇట్టి కార్యక్రమంలో వడ్లూరి రాజేష్ మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు, వడ్లూరి ప్రభాకర్, ఇగూరపు రాజయ్య, ఇప్ప సాయి, దోబ్బల కార్తీక్, జాన్, బోమెన వెంకటి, ఉప్రే జయరాం, ఉప్రే దుర్గజీ, ఉప్రే విజయ్ కుమార్, చునార్కార్ విఠల్, ఉప్రే రాజేశ్వర్, సన్మాన గ్రహిత మహెూర్కర్ అశోక్ ఉన్నారు.

## సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు

**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూన్ 16 ప్రజా జ్యోతి** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఈ నెల 18వ తేదీ నుండి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించనున్న సదరం యు. డి. ఐ. డి. వైద్య శిబిరాలను అర్హులైన దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు ఒక ప్రకటనలో తెలిపారు ఈ నెల 18వ తేదీన రక్తస్రావ రుగ్మత సికిల్ సెల్ తల సేమియా 19వ తేదీన మానసిక వైకల్యం 20వ తేదీన ఎముకలు 24న మూగ చెవిటి 26న కంటి చూపు సమస్యలు గల వరికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు క్యాంపులకు హాజరయ్యే అభ్యర్థులు ముందు సంబంధిత ప్రాథమిక ఆరోగ్య సేవా కేంద్రంలో వికలత్వ పరీక్ష చేయించుకుని స్లాట్ బుక్ చేసుకున్న తర్వాత సదరం శిబిరానికి హాజరుకావాలని శిబిరానికి హాజరయ్యే వారు తమ వెంట వికలత్వ ఆరోగ్య పరీక్ష చేయించుకున్న పత్రములు తెచ్చుకోవడంతో పాటు కోవిడ్ నిబంధనలను పాటించాలని తెలిపారు అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం





### ముఖ్యమంత్రి ప్రారంభించిన రైతు నేస్తం కార్యక్రమాన్ని వీక్షించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 16 (ప్రజా జ్యోతి)** రైతుల సంక్షేమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వారి సమస్యల పరిష్కారానికి రైతునేస్తం కేంద్రాలు కీలకంగా పనిచేయనున్నాయని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.సోమవారం హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతునేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నేపథ్యంలో నిర్మల్ గ్రామీణ మండలంలోని చిట్యాల రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు. పంటల సాగు, పెట్టుబడులపై వచ్చే భారం తగ్గించేందుకు రైతు భరోసా పథకాన్ని నేటి నుంచే అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లకు అనుమతులు మంజూరు చేశామని, గృహ నిర్మాణానికి సిద్ధంగా ఉన్న లబ్ధిదారులకు తక్షణమే అనుమతులు ఇవ్వనున్నట్టు తెలిపారు. గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికి భూభారతి రెవెన్యూ సదస్సులు జరుగుతున్నాయని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివాదాస్పద భూములపై స్పష్టత ఇవ్వడంలో ఈ సదస్సులు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు జిల్లా స్థాయిలో సమర్థవంతంగా అమలవుతున్నాయని, ప్రతి పథకం అర్హులైన లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి అంజి ప్రసాద్, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపార విస్తరణ ప్రాజెక్టుల్లో

# మరింత వేగం పెరగాలి

**రామకృష్ణాపూర్, జూన్ 16,(ప్రజాజ్యోతి):** సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా చేపట్టిన ప్రాజెక్టులను, పనులను మరింత వేగవంతంగా నిర్వహించాలని, మందకొడిగా పనులు కొనసాగితే ఉపేక్షించేది లేదని సీఎండీ ఎన్.బలరామ్ వివిధ విభాగాల అధికారులను హెచ్చరించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి సోమవారం నిర్వహించిన వీడియో సమావేశంలో సింగరేణి సంస్థ వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా చేపట్టిన సోలార్ విద్యుత్, పవన విద్యుత్, బ్యాటరీ స్టోరేజ్, జియో థర్మల్ విద్యుత్, గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్, కీలక ఖనిజాల ఉత్పత్తి, జాయింట్ వెంచర్ల ఏర్పాటు, కార్బన్ డయాక్సైడ్ నుండి మిథనాల్ తయారీ, సర్ఫేస్ కోల్ గ్యాసిఫికేషన్, భూగర్భ గనుల్లో కోల్ గ్యాసిఫికేషన్ తదితర 28 రకాల ప్రాజెక్టులు, పనులపై ఆయన సంబంధిత అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. కొన్ని ప్రాజెక్టులపై ఇప్పటికే ప్రాథమిక అవగాహనకు రావడం, కొన్ని పనుల పట్ల ఒప్పందాలు కుదుర్చుకోవడం జరిగిందని, మరికొన్ని పనులపై ఏజెన్సీల ద్వారా అధ్యయనం జరుగుతుందని, సింగరేణి సంస్థకు ఈ వ్యాపార విస్తరణ చర్యలు ఎంతో అవసరం కనుక ఈ పనులను మరింత వేగవంతంగా నిర్వహించాలని ఆయన కోరారు. వివిధ విభాగాల వారు తమకు కేటాయించిన పనులపై వివరించగా ఆయన పనులలో జరుగుతున్న జాప్యంపై అసహనం వ్యక్తం చేశారు. మరో 10 రోజులకల్లా ప్రతీ పనిలో ప్రగతి కనిపించాలన్నారు. ఇకపై ప్రతీ వారం బొగ్గు ఉత్పత్తిపైనే కాకుండా ప్రత్యేకంగా వ్యాపార విస్తరణ ప్రాజెక్టులపై సమీక్ష ఉంటుందని స్పష్టంచేశారు. సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు కూడా సింగరేణి వ్యాపార విస్తరణ చర్యల పట్ల సానుకూల ధోరణితో ఉన్నాయని, ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ వ్యాపార విస్తరణ చర్యలు త్వరగా అమలులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ ఆదేశం మేరకు కార్యాలయాలు, క్వార్టర్ల పైన చేపట్టాల్సిన రూఫ్ టాప్ సోలార్ పవర్ గురించి, కోల్ వాషరీల ఏర్పాటు, హైడ్రాలిక్ కన్వేయర్ల ఏర్పాటు వంటి విషయాలపై లోతుగా చర్చించారు. సమావేశంలో డైరెక్టర్ ఈ అండ్ ఎండి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ ప్లానింగ్ కె.వెంకటేశ్వర్లు, డైరెక్టర్ పర్సనల్ గౌతమ్ పొట్రు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం సుభాని, జీఎం సి.పి.పి ఎ.మనోహర్, జీఎం మార్కెటింగ్ ఎన్. వి.రాజశేఖర్ రావు, సింగరేణి థర్మల్ పవర్, సోలార్ పవర్, రీసెర్చ్ డెవలప్ మెంట్, సింగరేణి సివిల్, బిజినెస్ డెవలప్ మెంట్, తదితర 20 శాఖల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలు అందజేసిన మండల అధ్యక్షులు నారాయణ్

**వాంకిడి, జూన్ 16( ప్రజా జ్యోతి)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం ఖమన గ్రామం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నారాయణ ఆధ్వర్యంలో 22 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు కార్యక్రమం ఎంతో మంది పేద కుటుంబాలకు ఆసరా అని చెప్పుకొచ్చారు నా సొంత ఇల్లు కావాలనే ఎన్నో సంవత్సరాల కల కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యంలో నెరవేరింది అన్ని అన్నారు కాంగ్రెస్ నాయకులకుకృతజ్ఞతలు తెలపడం జరిగింది ఈ ఈ కార్యక్రమం లోపంచాయతీ సెక్రటరీ పోశం కాంగ్రెస్ పార్టీకి యువజన అధ్యక్షులు ప్రశాంత్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.



## తాండూర్‌లో సిపిఐ మహాసభ

**బెల్లంపల్లి, జూన్ 16(ప్రజాజ్యోతి)** తాండూరు మండల కేంద్రంలోని భగత్ సింగ్ భవన్లో మండల కార్యదర్శి సాలిగామ సంతోష్ ఆధ్వర్యంల్ సీపీఐ మండల పద్నాలుగో మహాసభ వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు రేగుంట చంద్రశేఖర్, మిట్టపల్లి వెంకటస్వామి, బొల్లం పూర్ణిమ, గోలేటి ఏ ఏఐటీయూసీ బ్రాంచ్ ఉఫాధ్యక్షుడు బయ్యమోగిలి, ఎక్స్ ఎంపిపి కామెరా మల్లయ్య, ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి కొండుబానేష్ సిపిఐ మండల సహాయ కార్యదర్శి నరాల ప్రహ్లాద్ మలిశెట్టి సత్యనారాయణ మాదారం టౌన్ సెక్రెటరీ పట్టి శంకర్ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ వాసాల నాగరాజు దాసరి లక్ష్మి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ రోడ్డు సేఫ్టీ తెలియాలి

### ఎస్సై గంగారామ్

**బెల్లంపల్లి, జూన్ 16(ప్రజాజ్యోతి)** కన్నెపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోలీసులు ట్రాఫిక్ రూల్స్ రోడ్డు సేఫ్టీపై అవగాహన కల్పించారు. విద్యార్థులను ఆర్ అండ్ బీ రోడ్డుపై తీసుకొని వచ్చి రహదారి భద్రత నియమాలను స్వయంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై గంగారామ్ వారితో మాట్లాడుతూ జీబ్రా క్రాసింగ్ వద్ద మాత్రమే రోడ్డును దాటాలని, సైకిల్ పై ప్రయాణించే వారు జాగ్రత్తగా వెళ్లాలని రోడ్డు నియమాలు పాటించాలి తెలియజేశారు



## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసిన అధ్యక్షులు గుర్నులే నారాయణ

**వాంకిడి, జూన్ 16( ప్రజా జ్యోతి)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో తొలి విడతలో మంజూరైన 32 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసి అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వానికి ఏళ్ల కాలం రుణపడి ఉంటాము అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో వాంకిడి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మండో కార్ అనిల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గం ప్రశాంత్,సింగిల్ విండో చైర్మన్ జబోరే పెంటూ ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు సెల్వట్ కార్ పెంటు, వద్గురే అరుణ,దుర్గం సునీత,గ్రామ పంచాయతీ కార్యదర్శి శివకుమార్, మరియు లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది.

# జిఎం దేవేందర్‌కు వినతిపత్రం




**మందమర్రి , జూన్ 16 ( ప్రజాజ్యోతి):** మందమర్రి ఏరియా సియంఒఎ అధ్యక్షుడు ఎస్.రమేష్ అధ్యక్షతన సింగరేణి అధికారులకు రావలసిన పిఆర్ పి రావడానికి జాప్యం జరుగుతుందంటూ ఏరియా జనరల్ మేనేజర్ జి .దేవేందర్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సి.ఎం.ఓ ఏ.ఐ అధ్యక్షుడు ఎస్.రమేష్ మాట్లాడుతూ 2022-23కి సంబంధించిన పి ఆర్ పి చెల్లింపులలో జాప్యం జరుగుతుందని అధికారులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని అన్నారు. గతంలో పలుమార్లు వినతి పత్రాలు సమర్పించిన ప్రయోజనం లేకుండా పోతుందనీ అన్నారు. పి ఆర్ పి చెల్లింపులో జాప్యంలో జరుగుతున్న నేపథ్యంలో నిరసన కార్యక్రమాలతో కూడిన వినతి పత్రం సి అండ్ ఎండి బలరాం నాయక్ దృష్టికి ఏరియా జనరల్ మేనేజర్ తీసుకువెళ్లాలని వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. సమయ భావన లేకుండా కంపెనీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే అధిక ఉత్పత్తి ఉద్యోగుల రక్షణకు ముందు ఉండే అధికారులకు జీతంలో భాగమైన పి ఆర్ పి త్వరలో చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి ఎం ఓ ఏఐ ఏరియా ఉపాధ్యక్షుడు డి. నాగవర్ధన్, ఆర్.నరేష్ జాయింట్ సెక్రటరీ, కే. రవి జాయింట్ సెక్రెటరీ, వి. సంతోష్, జాయింట్ ట్రెజరర్ తోపాటు యస్ ఒ టు జి యం విజయ ప్రసాద్, ఎం.మల్లయ్య పీవో, ఖాదీర్ ఎస్.కె పిఓ, రాంబాబు కేకే గ్రూప్ ఏజెంట్, ఎస్.శ్యాంసుందర్ పర్సనల్ మేనేజర్ మరియు సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై నాలుగు పాడి పశువులు మృతి

## ఎస్సై రాజశేఖర్ రాకతో తప్పిన ప్రమాదం



**మందమర్రి , జూన్ 16 ( ప్రజాజ్యోతి):** మందమర్రి పట్టణంలోని అందుగుల పేట, బురద గూడెం జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి మూడు లారీల కింద పడి నాలుగు పాడి పశువులు మృతి చెందాయి. జాతీయ రహదారి పై విద్యుత్ దీపాలు లేకపోవడం వేగంగా వచ్చే వాహనదారులకు అంధకారంలో ఏమి కనిపించకపోవడంతో పెద్ద సంఖ్యలో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రహదారి నిర్మాణం అనంతరం సంబంధిత అధికారులు కనీస భద్రత ఏర్పాట్లు చేయకపోవడంతో గత సంవత్సరం వేరు వేరు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన ఘటనలు ఉన్నాయి. రహదారికి అంటిపెట్టుకుని గ్రామాలు ఉండటంతో రహదారి దాటుతుండగా మూగజీవాలు వాహనాల కింద పడి చనిపోతున్న ఘటనలు నిత్యం పునరావృతం అవుతున్నా జిల్లా యంత్రాంగం పంచుకోవడం లేదు. ఆదివారం రాత్రి సమీప గ్రామాల రైతులకు చెందిన పాడి పశువులు రహదారి దాటుతున్న సమయంలో నాగపూర్ హైదరాబాద్ రహదారి పై మూడు బర్రెలు, హైదరాబాద్ నాగపూర్ రహదారి పై ఒక్కటి మృతి చెందాయి. విషయం తెలుసుకున్న పట్టం ఎస్సై రాజశేఖర్ తన సిబ్బందితో నిమిషాల వ్యవధిలో ఘటన స్థలానికి చేరుకొని సుమారు రెండు గంటల పాటు అక్కడే ఉండి మరిన్ని ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉంటూ క్రేన్ ద్వారా మూగజీవాలు కళేబరాలను తొలగించారు. ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ పాడి పశువులు మృతి పై కేసు దర్యాప్తు చేస్తామని అన్నారు. గ్రామస్తులు వ్యవసాయ రైతులు తమ ఇండ్లలోకి పాడి పశువులు వచ్చాయా లేదో చూసుకోవాలని మేతకు వెళ్ళిన మూగజీవాలు వెంట ఎల్లప్పుడూ కాపరి ఉండాలని పాడి పశువులు ఇంట్లోనే కట్టి వేసుకోవాలని రోడ్లపై రాకుండా చూసుకోవాలని అన్నారు.



## ఘనంగా ఎమ్మెల్యేవెడ్మ బొజ్జు పటేల్ జన్మదిన వేడుకలు

**జైనూర్, జూన్ 16(ప్రజా జ్యోతి)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీకార్యాలయంలో సోమవారంఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెట్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఒకరికొకరుతినిపించుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పరితపిస్తూ పుష్కర కాలంగా అనేక పోరాటాలు సాగిస్తూ జన సైనికులందరిలో స్ఫూర్తిని నింపుతూ ముందుకు సాగుతున్న జన నేత ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులువెడ్మ బొజ్జు పటేల్ హృదయ పూర్వకజన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జైనూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ ముఖిద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పంద్ర శేకు, ఆత్రం విశ్వనాథ్ రావు, బుజంగ్ రావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుద్దాల శ్రీనివాస్, యువ నాయకులు మెస్రం అంబాజీరావు, మాజీ వైస్ ఎంపీపీ రషీద్, కాంగ్రెస్ నాయకులు దండుగుల మహేష్, కొట్నాక దౌలత్ రావు, యూత్ కాంగ్రెస్ నాయకులు సుద్దాల ఆనంద్, తుమ్రాం కోటేష్, కుమ్రా శంకర్, ముకుంద్రవ్, కోవ సిద్దేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.




## సోనాల మండల కేంద్రంలో యోగా వాక్

**బోథ్, జూన్ 16 (ప్రజా జ్యోతి)** యోగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకొని అదిలాబాద్ జిల్లాలో 25 రోజుల కార్యక్రమంలో భాగంగా సోనాల మండల కేంద్రంలో ఈరోజు/సోమవారం ఉదయం యోగ వాక్ నిర్వహించడం జరిగింది... చేతిలో ప్లకార్డు పట్టుకొని, యోగ గూర్చి నినాదాలు ఇస్తూ గ్రామంలోని పలు వీధుల గుండా ర్యాలీగా వెళ్ళడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ ఆయుష్ విభాగములో యోగ ర్యాలీ నిర్వహించడం చాలా శుభ పరిణామం అని యోగ ఆరోగ్యానికి మేలు చేస్తుంది, యోగ నిత్య జీవితములో భాగం అవ్వాలి,యోగ ప్రతి ఇంటికి చేరాలి అని ప్రాచిన సంస్కృతిలో యోగా ఒక భాగం... యోగ,ప్రాణయామం, చేయడం ద్వారా ఆరోగ్యం మెరుగుపడుతుంది,జ్ఞాపకశక్తి పెరుగుతుంది. నిజ జీవితంలో అనేక ఒత్తిడిల మధ్య ఉంటున్నాము అలాంటి సమయంలో ధ్యానం చేయడం వల్ల మానసిక ప్రశాంతత కలుగుతుంది అని అన్నారు... ఈ కార్యక్రమంలో సోనాల యోగ ఇన్స్ట్రక్టర్ మునిగేల యోగిత,మాజీ సర్పంచ్ చెట్లపెల్లి సదానందం,సుభాష్ సూర్య, కానీ మురళీ,టి.సదానందం, రామాయి శంకర్, బోరే రవీందర్,జీవన్ మధుసూధన్,జి.రమేష్,ప్రకాష్, శ్రీనివాస్,గౌరీ శ్రీధర్,రవికాంత్ భీమ్రావ్, శుద్దోధన్, ఆశ వర్కర్లు, గ్రామ పంచాయితీ సిబ్బంది ,అంగన్వాడీలు మొదలగువారు పాల్గొన్నారు.



## ఆదివాసీలపై ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యం

### తీవ్రంగా ఖండించి న తుడుం దెబ్బ

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 16, (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో రోజు రో జుకు ఫారెస్ట్ అధికారులు ఆది వాసులపై దౌర్జన్యం చేస్తునే ఉ న్నారని, దౌర్జన్యం ను తీవ్రంగా ఖండిస్తున్నామని తక్షణమే దా డులను నిలిపి వేయాలని ఆ దిలాబాద్ జిల్లా వారు సాగు చేస్తున్న పంట చేనులలో చెట్లు నాట డం కందకాలు తవ్వడం ట్రెన్స్ వేయడం జరుగుతుం దని, నాటి నుంచి నేటి వరకు ఆదివాసులు జల్ జంగల్ జ మీన్ కోసం పోరాడుతూనే ఉన్నారు. ఆదివాసీలకు ఇప్పటి వరకు జల్ జంగల్ జమీన్ పై పూర్తి స్వేచ్ఛ కల్పిం చబడలేదు. ఈరోజు కూ డా ఏటూరు నగరం మం డలం లో ని రోహిరి చాలా పక అడవి శాఖ పరిధిలో ఆదివా సులు నివసిస్తున్నటువంటి గు డిసెలను తొలగించడం హేయ మైన చర్య దీనిని ఆదివాసి హ క్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ తరపున తీ వ్రంగా ఖండిస్తున్నాం ఫారెస్ట్ అధికారులు ఇలాంటి ఘటనలకు పాల్పడితే తుడుం దెబ్బ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళనను చేస్తాము మా ఊర్లో మా రాజ్యం అమలు చేస్తాము ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోనీ పిసార అద్దాల తిమ్మాపూర్ లక్ష్యం పూర్ వ వస్తాపూర్ గోపాలపూర్ కన్నాపూర్ తదితర గ్రామాలలో ఫారెస్ట్ అధికారుల ఆగడాలు రోజురోజుకు పెరుగుతున్నాయి ఇలాంటి విషయాలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు అనుముల రేవంత్ రెడ్డి గారు కొండ సురేఖ అటవి శాఖ మంత్రివర్యులు దానసరి సీతక్క గారు వెంటనే స్పందించి ఫారెస్ట్ అధికారులను వారి అతి ఉత్సాహం అదుపులో పెట్టాల్సిన అవసరం ఉంది లేకపోతే ఆదివాసీల అగ్రహానికి గురి అవుతారు ఈ కార్యక్రమంలో గోడం గణేశ్ తుడుం దెబ్బ రాష్ట్ర కార్యనిర్వాణ అధ్యక్షులు వేట్టి మనోజ్ తుడుందేబ్బ జీల్లా ప్రదాన కార్యదర్శి సలాం వరుణ్ ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆత్రం గణపతి డివిజన్ అధ్యక్షులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాపాఠశాలల ప్రవేశానికి ఎంపిక పోటీలు

**బెల్లంపల్లి, జూన్ 16(ప్రజాజ్యోతి)** తెలంగాణ క్రీడ ప్రాధికారిక సంస్థ 2025-2026 వ సంవత్సరానికి రాష్ట్రంలోని హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్ క్రీడాపాఠశాలలకు ఎంపిక పోటీలు నిర్వహించడం జరుగుతున్నది.తాండూరు మండలస్థాయి పోటీలు జడ్.పి.హెచ్.ఎస్ తంగళ్ళపల్లి నందు తేదీ: 18-06-2025 రోజున నిర్వహిస్తున్నామని తాండూర్ మండల విద్యాధికారి మల్లేశం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దీనికి నాలుగవ తరగతి చదువుతూ 1-09-2016 నుండి 31-08-2017 మధ్యలో జన్మించిన విద్యార్థులు ఈ యొక్క ఎంపిక పోటీలకు అర్హులు.ఈ పోటీలలో పాల్గొనే విద్యార్థులు ఆధార్ కార్డు, నాలుగో తరగతి చదువుతున్నటువంటి బోనఫైడ్ సర్టిఫికెట్ , 5 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు వెంట తీసుకుని ఉదయం 9:30 లోపు రాగలరని తెలియజేయడమైనది.

# పిడుగుపాటు నుంచి జాగ్రత్తలపై లఘు చిత్రం

### లోగో ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 16, (ప్రజా జ్యోతి)** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పౌర సంబంధాల అధి కారి ఆద్వర్యంలో సారధి కళా కారులచే పిడుగు పాటు కు గు రి కాకుండా తగు జాగ్రత్తలు పై లఘు చిత్రం లోగో ను సోమ వారం కలెక్టరేట్ సమావేశ మం దిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఆవిష్కరించారు.ఈ కార్య క్రమంలో అదనపు కలెక్టర్ శ్యా మలాదేవి,డిపిఆర్ఓ తిరు మ ల కూడా పాల్గొన్నారు. ఈ సం దర్భంగా ఇటీవలే పిడుగు పా టుకు జిల్లాలో పలువురు మృ తిచెందిన సంఘటన చోటు చే సుకున్న నేపథ్యంలో జిల్లా కలె క్టర్ ఆదేశాల మేరకు డిపిఆర్ఓ ఆద్వర్యం లో సాంస్కృతిక సా రథి కళాకారులచే రూపొందిం చిన లఘు చిత్రం కలెక్టర్ చేతు ల మీదుగా లోగో ను ఆవిష్క రించారు. జిల్లా ప్రజలు పిడుగు పడే సమయాల్లో జాగ్రత్తలు పా టించి ప్రాణాలు కాపాడుకో వా లి అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా కోరారు. కారు మబ్బులు కమ్ము కుని.. భారీ శబ్దాలతో ఉరుము లు.. కళ్లు మిరుమిట్లు గొలిపే మెరుపులు వస్తున్నాయంటే పి డుగులు పడతాయని గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని గురువారం జిల్లా కలెక్టర్ రా జ ర్షి షా అన్నారు. ఈ పిడుగు పా టు కు ఎన్నో పశువులు,ఎంతో మంది మనుషులు మరణిస్తు న్నారని, ముఖ్యంగా వ్యవసా య క్షేత్రాల్లో, చెట్లకింద ఉన్న వారే ఈ పిడుగుపాటుకు గుర వుతున్నట్లు పలు ఘటన ల ద్వారా తేట తెల్ల మవు తుం దన్నారు. అసలు ఈ పిడుగు పాటు నుంచి రక్షించుకోవడం ఎలా? ఎక్కడ ఉంటే పిడుగు మనమీద పడకుండా ఉంటుం ది? పిడుగు పడకుండా ఉండా లంటే ముందుగా పిడుగు పడే అవకాశం ఉన్నప్పుడు బయట తిరగక పోవడం మంచిదని, ఉ రుములు, మెరుపులు వస్తున్న ప్పుడు బయటకు వెళ్లక పోవ డమే ఉత్తమమని తెలిపారు. పిడుగుల బారి నుంచి రక్షణ కోసం కొన్ని జాగ్రత్తలు తీసుకో వాలి,బయట ఉండకూడదు,

ఉరుములు, మెరుపులు వస్తు న్నప్పుడు బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదు. లోహపు వస్తు వులను చేతిలో పట్టుకోవడం మంచిది కాదు. చెట్ల కింద, వి ద్యుత్ స్తంభాల దగ్గర ఉండకూ డదు. పిడుగులు చెట్లపై లేదా విద్యుత్ స్తంభాల దగ్గర పడే అవకాశం ఉంది, కాబట్టి వాటి కి దూరంగా ఉండాలి. నీటి లో ఉండకూడదు: ఉరుములు, మెరుపులు వస్తున్నప్పుడు నదుల్లో, వాగుల్లో, చెరువుల్లో స్నానం చేయడం మంచిది కా దుభూమి మీద అరికాళ్లు పూర్తిగా పెట్టకుండా వేళ్ల మీద కూర్చోవాలి:

పిడుగు పడినప్పుడు విద్యుత్ ప్రభావం తక్కువగా పడే అవకాశం ఉంటుంది.

ముడుచుకుని కూర్చోవాలి:

మోకాళ్లపై చేతులు, తలపెట్టి దగ్గరగా ముడుచుకుని కూర్చోవడం వల్ల పిడుగు పడినప్పుడు వెలువడే విద్యుత్ ప్రభావం తక్కువగా ఉంటుంది.

ల్యాండ్ ఫోన్ మాట్లాడకుడదు. సెల్ ఫోన్ వినియోగించవచ్చు (అది కూడ ఇంట్లో ఉన్నపుడు మాత్రమే). స్వీచ్ బోర్డ్ నుండి అన్ని కనెక్షన్లు తీసివేయాలి. షవర్ క్రింద స్నానం, చేతులు, గిన్నెలు కడగడం వంటివి చేయకూడదు.ఇంటి తలుపులు, కిటికీల వద్ద నిలబడకుడదు. మూసి ఉంచాలి.

ఈ సందర్భంగా ఎక్కువగా ఈ పిడుగుపాటుకు వ్యవసాయ పనులు చేసే రైతులు, ఆరు బయట పనిచేసే భవన కార్మికులు , నీటి గొట్టాలు బిగించే వారు , విద్యుత్ టవర్ల వద్ద పనిచేసే వారు, వాహనదారులు, పాదచారులు పిడుగుపాటుకు ఎక్కువగా గురవుతున్నారని పైన తెలిపిన కొన్ని జాగ్రత్తలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రజలను కోరారు.



## నకిలీ విత్తనాల పట్టివేత

**వాంకిడి, జూన్ 16,( ప్రజా జ్యోతి)** ద్విచక్ర వాహనంలో అక్రమంగా తరలిస్తున్న నకిలీ పత్తి విత్తనాలను సోమవారం పట్టుకున్నట్లు వాంకిడి ఎస్సై ప్రశాంత్ తెలిపారు. వాంకిడి ఎస్ఐ ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. వాంకిడి మండలంలోని బంబార గ్రామ శివారులో పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో మహారాష్ట్ర నుంచి ఆసిఫాబాద్ వైపు ఎంహెచ్ 34 ఏహెచ్ 0391గల బైక్ పై అనుమానాస్పదంగా వస్తున్న మహారాష్ట్రలోని రాజుర తాలుక,సుకడ్ పల్లికి చెందిన మాడావి మోతిరాం వద్ద తనిఖీ చేయగా అతని వద్ద 5 కేజీల నకిలీ పత్తి విత్తనాలు పట్టుబడ్డాయి. మండల వ్యవసాయ అధికారి పర్యవేక్షణలో పంచనామ నిర్వహించారు. దిని విలువ సుమారు 15 వేలు ఉంటుందన్నారు. నిందితుడిని అదుపులో తీసుకుని విచారిస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఈ తనిఖీలో ఏ ఎస్ ఐ పోశెట్టి ఉన్నారు.

## సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా పోస్టులు చేయరాదు

### బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్గలుద్దీన్



**బెల్లంపల్లి, జూన్ 16(ప్రజాజ్యోతి)** సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం మరియు ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్గలుద్దీన్ హెచ్చరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాజకీయంగాను, కుల, మత, ప్రాంతీయంగాను ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాధ్యమాలలో షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు. సామాజిక మాధ్యమాలు అయిన ఫేస్బుక్ , ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడుతాయి అని తెలిపారు. సామాజిక మధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగ నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు..సోషల్ మీడియాలో ఇతరులు పెట్టిన పోస్టులను ఫార్వర్డ్ చేసేవారు గమనించి చేయాలని సూచించారు.

## మంత్రిని కలిసిన నేతకానీ సేవా సంగం నాయకులు

**బెల్లంపల్లి, జూన్ 16(ప్రజాజ్యోతి)** చెన్నూర్ శాసనసభ్యులు బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో నూతనంగా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా డాక్టర్ వివేక్ వెంకటస్వామి నీ ఢిల్లీ పర్యటన తర్వాత తన నివాసంలో నేతకాని మహార్ సేవా సంఘం బృందంతో కలిసి హార్థిక శుభాకాంక్షలు తెలిపిన నేతకాని మహర్ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుర్గం స్వామి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం సిద్ధార్థ రాంమ్మూర్తి, రాష్ట్ర నాయకులు జాడి మధునయ్య గారు,మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గోమాస శ్రీకాంత్ గారు, జిల్లా ఉపాధ్యక్షులు గట్టు శివలింగు, జిల్లా నాయకలు దుర్గం చరణ్ దాస్, జుమ్మిడి రాజేష్,ఆగిడి భీమరాజ్,దుర్గం భాను ప్రసాద్. మంత్రివర్గంలో చోటు కల్పించిన కాంగ్రెస్ అధిష్టానానికి కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి వీలైనంత త్వరగా నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేసేలా చూడాలని కోరడం జరిగింది.

## అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి



**బెల్లంపల్లి, జూన్ 16(ప్రజాజ్యోతి)** అగ్నిమాపక సిబ్బంది విధులలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని మంచిర్యాల జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఎం. భగవాన్ రెడ్డి సూచించారు. సోమవారం జన్నారం మండల కేంద్రంలోని అగ్నిమాపక కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ సిబ్బందికి పలు సూచన చేశారు. అగ్నిమాపక వాహనాలు, పరికరాలు పనిచేసేలా సిద్ధంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## మలేషియా నుండి

# లింగాపూర్‌కు చేరుకున్న గల్ఫ్ బాధితులు

**కడెం,జూన్ 16 (ప్రజా జ్యోతి):** ఎట్టకేలకు పలువురు గల్ఫ్ బాధితులు మలేషియా నుండి లింగాపూర్ గ్రామానికి చేరు కు న్నారు. ఎంతో ఉత్కంఠ గా భావోద్వేగంతో ఎదురు చూస్తు న్న వారి కుటుంబ సభ్యులు ఒ క్కసారిగా ఊపిరి పీల్చుకున్నా రు. నిర్మల్ జిల్లా కడెం మండ లంలోని లింగాపూర్, దస్తురా బాద్ మండలంలోని మున్యా ల గ్రామాలకు చెందిన ఆరుగు రు అక్రమ ఆయుధాల నిరోధక చట్టం కింద మలేషియాలో అరె స్ట్ అయి జైలు శిక్ష ను అనుభ వించిన విషయం తెలిసిందే, అ యితే వారి కుటుంబ సభ్యులు ఖానాపూర్ బిఆర్ఎస్ పార్టీ ని యోజకవర్గ ఇన్చార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ను కలిసి వా రిని ఎలాగైనా ఇండియాకు తీ సుకురావాలని ప్రాదేయ పడ గా, ఇటీవల ఆయన చొరవతో ఆరుగురు నుండి ముగ్గురు మ లేషియా నుండి లింగాపూర్ గ్రా మానికి కొద్ది రోజుల క్రితం చేరు కున్నారు. అక్కడే ఉన్న మరో ముగ్గురు రాచకొండ నరేష్, గుండ శ్రీనివాస్, మున్యాల గ్రా మానికి చెందిన రవీందర్ లు మూడు రోజుల క్రితం విడుదలై స్వగ్రామమైన లింగాపూర్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధితుల ను జైలు నుంచి విడి పించేందు కు జాన్సన్ నాయక్ తీసుకున్న చొరవను వారి కుటుంబ సభ్యు లతో పాటు గ్రామస్థులు అభి నందిస్తున్నారు. తమను ఇంటి కి చేర్చడంలో జాన్సన్ నాయక్ చూపిన కృషి మరిచి పోలేనిద ని, తమకు మరో జన్మ నిచ్చి నంతగా ఆనందంగా ఉందని , అతి త్వరలో జాన్సన్ నాయక్ ను కలిసి కృతజ్ఞతలు తెలుపు తాము అని అన్నారు.

# బార్యను హత్య చేసిన భర్తకి 6 సంవత్సరాల కారాగార శిక్ష 2 వెల జరిమానా

### జిల్లా జడ్జి శ్రీవాణి వెల్లడి

### నేరస్తులు తప్పించుకోలేరు: ఎస్పీ జానకి షర్మిల

నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 16 (ప్రజా జ్యోతి) నిర్మల్ జిల్లా బాసరలో ఆవేశంలో కట్టుకున్న భార్యను కిరోసిన్ పోసి తగుల పెట్టిన భర్త పాలాకర్ సాయినాథ్ కు 6 సంవత్సరాల కారకార శిక్ష 2వెల రూపాయలు జరిమానా విధించినట్లు జిల్లా జడ్జ్ శ్రీవాణి తెలిపారు బార్య చనిపోతూ మరణ వాంగ్మూలం ఇవ్వటం తొ కేసు యొక్క సాక్ష్యాలను పరిశీలించిన తదుపరి శిక్ష విధించినట్లు తెలిపారు ఈ సందర్భంగా ఎస్పీ డా.జి.జానకి షర్మిల మాట్లాడుతూసమాజంలో నేరం చేసిన వాళ్ళు ఎవరు శిక్ష నుంచి తప్పించుకొలేరని అన్నారు నిర్మల్ పోలీసులు ప్రాసిక్యూషన్ వ్యూహంతో న్యాయ విచారణ న్యాయ నిరూపణ జరిపి ఖచ్చితంగా శిక్ష లు పడేలా చేస్తారని సూచించారు. పోలీసు శాఖ ప్రజల భద్రతకు కట్టుబడి, నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటూ, న్యాయస్థానాల ద్వారా శిక్షలు పడటానికి తగిన సాక్షులను న్యాయస్థానాలలో ప్రవేశపెట్టటానికి నిర్మల్ పోలీసులు కృషి చేశారన్నారు నిందితుడి శిక్ష పడడంలో కృషిచేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ కల్వకుంట్ల వినోద్ రావువిచారణ అధికారి ఎస్.ఐ తోట మహేష్ డ్యూటీ ఆఫీసర్స్ ఏఎస్ఐ దల్లు సింగ్, లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## ఖానాపూర్ క్యాంపు కార్యాలయంలో

# ఘనంగా ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు





**ఖానాపూర్ జూన్ 16 (ప్రజా జ్యోతి)** ఖానాపూర్ శాసనసభ్యులువెడ్మ బొజ్జు పటేల్ పుట్టినరోజు వేడుకలు సోమవారం రాత్రి ఖానాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషుల సమక్షంలో ఘనంగా జరిగింది హైదరాబాద్ లో సీఎం ను కలిసిన అనంతరం నేరుగా క్యాంపు కార్యాలయం రాత్రి చేరుకున్న ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా బాణాసంచాలు కాల్చి సంబరాలు చేసుకున్నారు పట్టణమంతా శు భాకాంక్షలు ఫ్లెక్సీలతో అలంకరించబడ్డాయి గజ మాలలు వేసి పుట్టినరోజు సందర్భంగా హ్యాండ్ గన్ ఫైర్ చేసి కేక్ కట్ చేసి స్వీట్స్ పంచుకొని సంబరాలు జరిపారు ఎమ్మెల్యే బొజ్జపటేల్ సతీమణి దృపదతో పాటు కుమారుని వెంట తీసుకొని క్యాంపు కార్యాలయం చేరుకొని కార్యకర్తల్ని కలిసి పేరుపేరునా పలకరించారు అనంతరం భోజనాన్ని కార్యకర్తలకు నాయకులకు స్వయంగా వడ్డించారు సంబరాల్లో ఖానాపూర్ కడెం పెంబి దస్తురాబాద్ మండలాల చెందిన నాయకులు కార్యకర్తలుపెద్ద ఎత్తున పాల్గొన్నారు మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగల భూమన్న వైస్ చైర్మన్ మాజీద్ తాజా మాజీ చైర్మన్ రాజురాసత్యం మార్కెట్ చైర్మన్ కడార్ల గంగ నరసయ్య నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ దయానంద్ మదిరే సత్యం నేరెళ్ల సత్యనారాయణ రాజేశ్వర్ మాజీ జిల్లా పరిషత్ కోఆప్షన్ మెంబర్ యూసుఫ్ ఖాన్ జహీర్ ఖాన్ బొడ్డు గంగన్న తోట సత్యం సలీం సాజిద్ గంగాధర్ శంకర్ శేషాద్రి మనీ శెట్టి శ్యామ్ సుందర్ రావు నిమ్మల రమేష్ దాస్తురా బాద్ పెంబి కడెం మండల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# సామజిక కార్యకర్తకు జన్మదిన శుభాకాంక్షలు

**నార్నూర్ జూన్ 16(ప్రజా జ్యోతి)** సామాజిక కార్యకర్త, నార్నూర్ మండల కేంద్రానికి చెందిన యువ నాయకుడు సోహైల్ ఖాన్ జన్మదిన సందర్బంగా ఆయనను సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్, స్థానిక యువకులు, నాయకులు శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దీర్ఘాయుషుతో కలకాలం జీవించాలనీ ఆశీస్సులు అందించారు. కార్యక్రమంలో లిపిసా చైర్మన్ సికిందర్ సుభాష్ రాథోడ్ అశోక్,దళిత రత్న కోర్రల మహేందర్, ఆటో యూనియన్ అధ్యక్షులు ఫెరోజ్ రమేష్లి,అజర్, మోసదిక్, సాహిల్, జుబేర్,అజర్, అబ్బు ఖాన్, జాడే దయానంద్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# బిల్లులు రాలేదని పాఠశాలకు తాళం వేసిన కాంట్రాక్టర్

**ఖానాపూర్ జూన్ 16 (ప్రజా జ్యోతి)** ఖానాపూర్ మండలంలోని రాజురా గ్రామంలో లో గల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల కు మరమ్మతులు చేసిన కాంట్రాక్టర్కు బిల్లులు రాకపోవడంతో చేసేదేమీ లేక సదరు కాంట్రాక్టర్ సోమవారం పాఠశాలలోకి విద్యార్థులు ఉపాధ్యాయులు ఎవరు లోపటికి వెళ్ళకుండా ప్రధాన ద్వారానికి తాళం వేశారు. సుమారు 40 లక్షలతో పాఠశాల భవనాలను మరమ్మత్తులు చేశానని బిల్లులు రాలేక అప్పులు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని సదర్ కాంట్రాక్టర్ శ్రీనివాస్ ఆరోపించారు బిల్లులు వచ్చేవరకు తాళం తీసేది లేదని పెట్రోల్ డబ్బా పట్టుకొని అక్కడే బయటాయించారు బిల్లు రాకుంటే ఆత్మహత్య చేసుకుంటానని స్పష్టం చేశారు. దీంతో పాఠశాలకు వెళ్లేందుకు విద్యార్థులు ఉపాధ్యాయులు లోపటికి వెళ్లకుండా తాళం ఉండడంతో బయట ఉండి పోయారు. తాళం వేసిన కాంట్రాక్టర్కు ఆ గ్రామస్తులు కొంతమంది మద్దతు తెలిపారు. విషయం పోలీసుల వరకు వెళ్లడంతో పెంబిఎస్ఐ అజయ్ రాజు రాకు వచ్చి కాంట్రాక్టర్ శ్రీనివాస్ కు నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. బిల్లులు చెల్లించేందుకు పంచాయతీరాజ్ శాఖ, ఇంజనీరింగ్ అధికారులతో ఫోన్లో మాట్లాడించారు కలెక్టర్ కార్యాలయానికి వచ్చి బిల్లుల గురించి కలెక్టర్కు అర్జీ పెట్టుకోవాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులు సూచించడంతో శాంతించిన కాంట్రాక్టర్ శ్రీనివాస్ తాళం తీసి నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తరలివెల్లి



కలెక్టర్ ముందు తన గోడును వెళ్ళబోసుకున్నారు. బిల్లు మంజూరు కోసం ప్రభుత్వానికి ఎప్పుడో నివేదికలు పంపించామని బిల్లులు వచ్చేందుకు తాము శాయ శక్తుల కృషిచేసి సహకరిస్తామని బిల్లులు వచ్చేవరకు శాంతించి మరోసారి ఇలాంటి సంఘటన పునరావతం కాకుండా పిల్లల చదువు కోసం సహకరించాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులు కాంట్రాక్టర్ కు నచ్చజెప్పడంతో కథ సుఖాంతం అయింది.

# రైతు నేస్తం, రైతు భరోసా కార్యక్రమాలకు
# లాంఛనంగా ప్రారంభోత్సవం

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 16, (ప్రజా జ్యోతి)** రైతు నేస్తం కార్యక్రమం లో భా గంగా 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ కు అను సంధానం కార్యక్రమాన్ని ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమ వారం లాంఛనంగా ప్రారంభిం చారు. ఈ కార్యక్రమానికి జిల్లా లోని తల మడుగు మండలం సుంకిడి రైతువేదిక నుండి పా ల్గొనీ జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ రైతులు వ్యవ సాయ విస్తరణ అధికారులు నిపుణులతో సంభాషించడా నికి వీలు కల్పించే విధంగా వీ డియో కాన్ఫరెన్స్ సౌకర్యం రై తునేస్తం ను సోమవారం తె లంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమం త్రి భట్టి విక్రమార్క మల్లు, వ్య వసాయ మంత్రి తుమ్మల నాగే శ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కా ర్యదర్శి రామకృష్ణ రావ్ ప్రారం భించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ఎన్నో కష్టాలతో ఆరుకాలం శ్రమించి పంటలను పండించే రైతన్నలు అందరికీ ఆహారం అందించే వి ధంగా ఎన్నో కష్టాలను ఎదు ర్కొని ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొని, వర్షాలు ఎక్కువ వచ్చినా, కరువులు వచ్చినా, నీరు ఉన్నా లేకపోయినా వీట న్నిటిని ఎదుర్కొని గుండెధైర్యం తో రైతు పంటలను పండిస్తు న్నారని, మన తెలంగాణ రా ష్ట్రం అత్యంత వేగంగా అభివృ ద్ధి చెందాలనే ఉద్దేశం తో రా ష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్ర మాలు చేపట్టడం జరుగుతుం దని, ఈ కార్యక్రమాలు అన్ని కూడా రైతులు,సంపన్నులు కా వాలనే లక్ష్యం తో ముందుకె ళుతున్నదని, రాష్ట్రంలో 70 ల క్షల మంది రైతులు ఉన్నారనీ, వారి ఆదాయం పెంచే విధంగా ఇంకా ఎక్కువ నిధులు సమ కూర్చి పల్లె పట్టణాల ప్రాంతా ల్లో పాడి పంటలుతో సంపా దన చేకూరేలా ప్రభుత్వం చర్య లు చేపడుతుందని , ఆరు లక్ష ల 40 వెల మంది రైతులు రై తు నేస్తం, రైతు భరోసా కార్యక్ర మాన్ని పండగ వాతావరణం లో ప్రత్యక్షంగా వీక్షిస్తున్నార న్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభు త్వం రైతులను రాజు చేయడా నికి వ్యవసాయం పండుగ చే యాలన్న ఉక్కు సంకల్పంతో చేస్తున్న ప్రయత్నాన్ని ఆశీర్వ దించడానికి వచ్చిన రైతంగ సోదరులందరికీ కూడా మన స్ఫూర్తిగా కృతజ్ఞతలు ధన్యవా దాలు తెలియజేస్తున్నానని అన్నారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ హైదరాబాద్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుంచి ముఖ్యమంత్రి, క్యాబి నెట్ మంత్రి వర్గం మంత్రులు అందరూ కూడా హైదరాబాద్ నుంచి రైతు వేదికలలో రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభిం చడం జరిగిందన్నారు జిల్లాలో కూడా ఇక్కడ రైతు వేదిక సుంకిడి నుంచి ఈ



కార్యక్రమానికి హాజరు కావడం జరిగిందనీ, ఇది చాలా మంచి కార్యక్రమం ఇప్పటివరకు ప్రతి మండలంలో రైతు వేదికలు ప్రారంభించడం జరిగింది రైతు వేదిక ద్వారా ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ నుండి సైంటిస్టులు రైతులు రైతువేదికలలో సేంద్రియ పద్ధతులు పంటను సాగు చేయడం ఎరువులు , పంట మార్పిడి , తదితర వాటి పై సలహాలు, సూచనలు రైతులకు అందిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా ఈ రోజు నుండి ఏడు రోజులలో రైతుల ఖాతాలో రైతు భరోసా కూడా ఎకరానికి 12,000 జమ అవుతాయని, ఇప్పుడు రైతులందరూ పొలంలో ఉన్నారు కాబట్టి వారికి పెట్టుబడి సహాయం సకాలంలో అందుతుందని, దీని వలన రైతులు సకాలంలో సాగు చేసి మంచి దిగుబడికి పెంచుకోవడానికి సహాయపడుతుందన్నారు. ఈ సందర్భంగా రైతువేధికల్లో వీడియో కాన్ఫరెన్స్ సంభాషణ ద్వారా, రైతులు తమ ఉత్పాదకతను మెరుగు పరచుకోవడానికి వ్యవసాయ రంగంలో ఉత్తమ పద్ధతులను నేర్చుకోవడానికి దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లాల నుండి రైతులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని వ్యవసాయ పద్ధతుల్లో తమ అనుభవాలను, లాభాలను పంచుకున్నారు. ఈ కార్యమం లో మాజీ జడ్పీటీసీ గణేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ కల్యాణలక్ష్మి రాజేశ్వర్, సీఈఓ పి ఎ సి ఎస్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మహేందర్ యాదవ్, వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, ప్రత్యేక అధికారి గజనన్, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, ,తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాలలో 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల జమ

**మొదటి పేజీ తరువాయి...**

విధానం ద్వారా రైతు నేస్తం రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించారు జిల్లా కేంద్రంలోని జనకాపూర్ రైతువేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి హాజరయ్యారు సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని 1 వేయి 31 రైతు వేదికలను రైతు నేస్తం కార్యక్రమం ద్వారా అనుసంధానం జరిగిందని ఇందులో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రతి మంగళవారం రాష్ట్రంలోని రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు వ్యవసాయ సాగులో అవసరమైన మెళకవలను అందించడం జరుగుతుందని తెలిపారు రైతులు నేరుగా వ్యవసాయ శాస్త్రవేత్తలతో సమావేశమై వ్యవసాయంలో సాంకేతిక వినియోగంపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు రైతుభరోసా పథకంలో భాగంగా రాష్ట్రంలోని 1 కోటి 49 లక్షల ఎకరాల వ్యవసాయ యోగ్యభూములకు సంబంధించిన 70 లక్షల 11 వేల 984 మంది రైతుల ఖాతాలలో 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు జమ చేయడం జరుగుతుందని అర్హులైన రైతులందరికీ ఒకేసారి రైతుభరోసా అందించడం జరుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి వరిధాన్యం కొనుగోలు చేయడం నిరుపేద రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం అందించేందుకు వ్యవసాయ సాగులో సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ చెల్లించి రైతులను ప్రోత్సహించడం జరిగిందని తెలిపారు ఒక సంవత్సరంలో 2 కోట్ల 80 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండించి తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని, రైతులు పండించిన సన్నరకం వడ్లు బియ్యంగా మారి నిరుపేదల కడుపు నింపుతున్నాయని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆఖరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు ప్రతి నెల 1వ తేదీన ప్రభుత్వ ఉద్యోగస్తులకు జీతాలు అందిస్తున్నామని అన్ని రంగాలను ఒక్కొక్కటిగా సరిదిద్దుతున్నామని అన్నారు 18 నెలల కాలంలో వ్యవసారంగంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్, రైతు భీమా, రైతు రుణమాఫీ, పంట కొనుగోలు సన్నరకం వడ్లకు బోనస్ లలో మొత్తంగా 1 లక్షా 1 వేయి 788 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. దాదాపు 21 వేల కోట్ల రూపాయలతో రైతు రుణమాఫీ చేయడం జరిగిందని, పామాయిల్ పంట సాగును ప్రోత్సహించడం జరుగుతుందని పంట సాగులో సేంద్రియ వ్యవసాయాన్ని అమలు చేసి ఆరోగ్యకరమైన పంట దిగుబడితో ప్రజల సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయంలో వాణిజ్య పంటలను ప్రోత్సహిస్తూ అవసరమైన పనిముట్లు అందించేందుకు చర్యలు తీసుకుంటామని రైతులు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు వ్యవసాయ శాఖ సాంకేతిక నైపుణ్యాన్ని నేర్చుకోవాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. సౌర విద్యుత్ ఉత్పత్తి దిశగా అడుగులు వేయడం జరుగుతుందని తద్వారా ఉచిత విద్యుత్ అందడంతో పాటు మహిళలకు అదనపు ఆదాయం అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు వ్యవసాయంపై పూర్తి అవగాహన గల రైతులతో గ్రామాలలో సభలు నిర్వహించి రైతులకు మెళకువలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, వరితో పాటు లాభదాయకమైన పంటలు సాగు చేయడం, భూసారానికి అనుగుణంగా సాగు చేయవలసిన పంటలపై అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో రెవెన్యూ సదస్సుల ద్వారా గ్రామగ్రామన నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కులగణన, ఎస్.సి. వర్గీకరణ అమలు చేయడం జరిగిందని, రాష్ట్రంలో దాదాపు 60 వేల మంది నిరుద్యోగ యువతకు ఒకే ఏడాదిలో ఉద్యోగాలు కల్పించడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమం దిశగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు నేస్తం పథకంలో శాస్త్రవేత్తల ద్వారా నేరుగా రైతులకు పంట సాగులో మెళకువలు అందించడం జరుగుతుందని అన్నారు కార్యక్రమంలో సంబంధిత అధికారులు రైతు సంఘాల ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

### ప్రజావాణి సమస్యలు

## సత్వర పరిష్కారం

### ప్రజావాణి లో 104 దరఖాస్తు లు

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 16 (ప్రజా జ్యోతి)** ప్రత్యేక ప్రజావాణి ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం లభి స్తుందని జిల్లా కలెక్టర్ స్పష్ట చేశారు.ప్రతీ సోమవారం నిర్వ హించే ప్రజావాణి కార్యక్రమం లో భాగంగా కలెక్టరేట్ సమా వేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి తో కలసి ఆయా మండలాల నుండి వచ్చిన అర్జీ దారుల నుండి అర్జీలను స్వీక రించి ఆయా శాఖలకు సంబం ధించిన సంబంధిత అధికారు లకు వివిధ సమస్యల పై వచ్చిన ఫిర్యాదులను తక్షణ మే పరిష్కరించాలని ఆన్నారు. సీఎం ప్రజావాణి లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు వచ్చే వారం లోగా పరిష్కరించాలని ఆదేశించారు.ఈ ప్రజావాణి లో వినోద్ కుమార్, ఆయా శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ సి బ్బంది, తదితరులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా 104 దర ఖాస్తులను స్వీకరించడం జరి గిందనీ తెలిపారు.